క్లుప్తంగా

అన్నదానం



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న దాతలు

మధిర: పట్టణంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వర్తకసంఘం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఊటుకూరు గోపాల్ వివేక్ వర్ధన్‌గుప్తా, ఊటుకూరు లక్ష్మి, పసుమర్తి పద్మజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్ మోహన్‌రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, ఊటుకూరు ప్రభాకర్‌రావు, రవికుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆలయాల్లో..



భోజనం వడ్డిస్తున్న దాతలు

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయం, వేంసూరు రోడ్డు శ్రీ మెట్టాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యగారిపేట ఆలయంలో మారెళ్ల కాంతారావు, నిర్మల దంపతుల కుమారుడు వాసు పుట్టినరోజు సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. చల్లగుండ్ల కృష్ణయ్య, నాగళ్ల ప్రసాద్, బొంతు మాధవరావు, వల్లభనేని ప్రవీణ్, పురుషోత్తం, నరుకుళ్ల రవి, కొప్పుల రజిని పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా..



ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

పెనుబల్లి: బ్రెయిన్‌ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కుటుంబానికి మంగళవారం చేయూత అందించారు. వివరాల మేరకు మండలపరిధిలోని రామచందర్‌రావు బంజర్ గ్రామానికి చెందిన అనంతోజు భాస్కర్ కుమార్తె సౌమ్య బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. సౌమ్య వైద్యానికి రూ.6 లక్షలు కావాల్సి ఉండగా. విషయం తెలుసుకున్న మండల ఉపాధ్యాయులు తమ వంతు సాయంగా రూ. 37 వేలను వియంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.వి రామారావు, వనమా నాగేశ్వరరావు, రవికుమార్, నాళ్లసురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమేందర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలి



సత్తుపల్లి: ప్రచారం చేస్తున్న నాయకులు

సత్తుపల్లి: పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలంటూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పలు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణాల లక్ష్మారెడ్డి, నాయుడు రాఘవరావు, సుదర్శన్‌మిశ్రా, పాలకొల్లు శ్రీనివాసరావు, వసంతరావు, నాగరాజు, సర్వేశ్వరరావు, విజయ్, శివ పాల్గొన్నారు.

బోనకల్: బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవకి వాసుదేవరావు బోనకల్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావు, మరీదు పరుశురాం, భూక్యా సైదా తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావు సేవలు మరవలేనివి

మధిరరూరల్: సీపీఐ మధిర నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు మందడపు నాగేశ్వరరావు సేవలు మరువలేనివని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు అన్నారు. మండలంలోని మల్లవరం గ్రామంలో నాగేశ్వరరావు వర్ధంతి సభ మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు కొనియాడారు.

కనబడని చైతన్యం..!

ఊసులేని 'మన తెలంగాణ-మన వ్యవసాయం'
- ఏటా ఏప్రిల్, మేలో రైతు చైతన్యయాత్రలు
- రెండేళ్లుగా నిలిచిన అవగాహన
- అయోమయంలో రైతులు



చెరుకు తోట నాటేందుకు గడలు ఏర్పాటు చేస్తున్న కూలీలు (ఫైల్)

వైరారూరల్: పంటల సాగులో రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి ప్రభుత్వం రైతుచైతన్య యాత్రల పేరుతో రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించేది. రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం 'మన తెలంగాణ–మన వ్యవసాయం' పేరుతో రైతు సమన్వయ సమితి సభ్యులను నియమించి వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతు సమన్వయ సమితి సభ్యుల సహకారంతో వానాకాలం పంటల సాగు ప్రారంభానికి ముందు సాగులో పాటించాల్సిన మెలకువలు, పంట బీమా, యంత్రాల రాయితీలపై ఏప్రిల్, మే నెలలో అవగాహన సదస్సులను నిర్వహించేది. కానీ గత రెండేళ్ల నుండి 'మన తెలంగాణ- మన వ్యవసాయం' ఏటా ఏప్రిల్, మేలో నిర్వహించే రైతుచైతన్య యాత్రలు అటకెక్కాయి. దీంతో వానాకాలం సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన లేక ఏళ్లుగా ఒకే పంట, అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడుతూ రైతులు నష్టపోవడం ఆనవాయితీగా మారింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఈ ఏడాది నుండి అయిన రైతుచైతన్య యాత్రలను ప్రారంభిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

రైతులకు అవగాహన అవసరం..

వివిధ విషయాలను వ్యవసాయ శాఖ, ఆయా శాఖల అధికారుల బృందం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. రైతు సమన్వయ సమితి సభ్యులను భాగస్వాములు చేయాల్సి ఉంటుంది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతు సమన్వయ సమితి కమిటీలు ఏ మేరకు ఉంటాయనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే అడపాదడపా వర్షాలు కురుస్తున్న సమయాన రైతులు వానాకాలం పంటలు సాగు చేసుకునేందుకు తమ పొలాల్లో దుక్కులు దున్నుతూ వానాకాలం పంటల సాగుకు సన్నద్ధమవుతుండగా రైతుచైతన్య యాత్రల ఊసే లేకుండాపోయింది. విత్తనాలు విత్తుకునే సమయానికి సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైతే ఎలాంటి పంటలు వేసుకోవాలో రైతులకు అవగాహన కరువైంది. ఇలాంటి సమయాల్లో రైతుచైతన్య యాత్రలతో అవగాహన సదస్సులు నిర్వహించి పంటల ప్రణాళికలను వివరించాలని రైతులు కోరుతున్నారు.

అవగాహన కల్పించే అంశాలు
- భూసార పరీక్షల ఆవశ్యకత, పంటల మార్పిడి.
- పంటలకు గిట్టుబాటు ధర రానప్పుడు గోదాముల్లో నిల్వచేసి రుణం పొందే విధానం, రుణాల సద్వినియోగం.
- వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలు, చీడపీడల నివారణ.
- కరువు కోరల్లో చిక్కుకున్నప్పుడు పాడి పశువులతో అభివృద్ధి పశు సంవర్థక శాఖ అందజేస్తున్న రాయితీలు.
- వ్యయసాయంలో విద్యుత్ వినియోగం. విత్తనోత్పత్తికి సంబంధించి ప్రోత్సాహం.

అవగాహన లేక నష్టపోతున్నాం..



గత ప్రభుత్వం 'మన తెలంగాణ–మన వ్యవసాయం' పేరుతో నిర్వహించే అవగాహన సదస్సులను రెండేళ్ల నుండి నిలిపివేసింది. దీంతో రైతులు సాగుకు అవగాహన లేక పంట నష్టపోతున్నాం. ప్రస్తుత అధికార ప్రభుత్వమైనా రైతు చైతన్య యాత్రలను యధావిధిగా కొనసాగించడంతో పాటు సేంద్రీయ వ్యవసాయంపై కూడా అవగాహన కల్పిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

– నారపోగు నాగరాజు, రైతు, సిరిపురం

చైతన్యయాత్రలు నిర్వహించాలి



పంటల సాగుకు ముందు సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైన సందర్భాల్లో ఏ రకం పంటలు సాగు చేయలనేది అవగాహన లేకుండాపోయింది. ప్రభుత్వం, అధికారులు స్పందించి గతంలో మాదిరి రైతుచైతన్య యాత్రలను నిర్వహించి పంటల సాగు విధివిధానాలు తదితర అంశాలపై అవగాహన కల్పించి రైతుచైతన్య యాత్రలను అమలు చేయాలి.

– ముక్కార పుల్లారెడ్డి, రైతు, దాచాపురం

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

వేంసూరు: గ్రామాల్లో డెంగీ, టైఫాయిడ్, మలేరియా, సీజనల్ జ్వరాలు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ రమేష్, మండల వైద్యాధికారి ఇందుప్రియ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులకు, ఐకేపీ, ఐసీడీఎస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎక్కడ మురుగు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలన్నారు. డ్రెయినేజీలు పూడికపోయడంతో పాటు నీరు సక్రమంగా వెళ్లేలా చేయాలన్నారు.

కేంద్ర నిధులతో అభివృద్ధి

ముదిగొండ: కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, బీజేపీ పట్టభద్రుల అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు దేవకి వాసుదేవరావు అన్నారు. మంగళవారం ముదిగొండలో పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, మండలాధ్యక్షుడు అల్లిక శ్రీకాంత్, నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఉన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



సత్తుపల్లి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, ఉడతనేని అప్పారావు, గాదె చెన్నారావు, మందపాటి పద్మజ్యోతిరెడ్డి, దూదిపాల రాంబాబు, దోమా ఆనంద్, మానుకోట ప్రసాద్, కుమారి, రజియా, వెంకటేశ్వర రెడ్డి, టోపీ శ్రీను, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

మధిర: కాంగ్రెస్ మధిర కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దారా బాలరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, అద్దంకి రవికుమార్, కోనధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, హరిబాబు, షేక్ జాకీర్ హుస్సేన్, జహంగీర్, చిలువేరు బుచ్చి రామయ్య, సత్యంబాబు, వెంకటేశ్వరరెడ్డి, నిడమనూరు వంశీకృష్ణ, విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, సంగయ్య, రంగా, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వైరా: వైరాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు బొర్రా రాజశేఖర్, ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, పాలేటి నరసింహారావు, పాదిల హరినాథ్, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు: మండల పరిధిలోని మర్లపాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చాకాయల సోమిరెడ్డి, మండలాధ్యక్షుడు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, ఎండీ.ఫైజుద్దీన్, సత్యనారాయణరెడ్డి, వెల్ది జగన్‌మోహన్‌రావు, వెంకటప్పరెడ్డి, ఎంపీటీసీ రాఘవరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

తల్లాడ: మండలకేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. సత్తుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, కేతేపల్లి భాస్కర్‌రావు, మూకర ప్రసాద్, పోలేపల్లి నాగేశ్వరరావు, జయారెడ్డి, .వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఏన్కూరు: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు స్వర్ణ నరేందర్, వేముల కృష్ణ ప్రసాద్, ఉప్పెర్ల ఆనందప్రసాద్, మాళోతు నర్సింహరావు, భూక్య చందులాల్, మేడ ధర్మరావు పాల్గొన్నారు.

కల్లూరు: మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభాకర్ చౌదరి, సత్యంబాబు, వెంకటేశ్వరరావు, నగేష్, షేక్ బాజి, భాస్కర్‌రావు, నరసింహారావు, సాంబశివరావు, రమేష్, శివకుమార్‌నాయక్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, మల్లెల లక్ష్మణరావు, శీలం వెంకట్రామిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, యన్నం పిచ్చిరెడ్డి, జానీబాషా, ప్రసాదరెడ్డి ఉన్నారు.

పెనుబల్లి : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, మేకతొట్టి కాంతయ్య, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గోదా చెన్నారావు, మద్దెల వెంకయ్య, కొండా ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



మధిరలో..



వైరాలో..

బీఆర్‌ఎస్ హయాంలో నిరుద్యోగులకు మోసం

- ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎమ్మెల్సీఅభ్యర్థి తీన్మార్ మల్లన్న, నాయకులు

వైరా: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను అన్ని విధాలుగా మోసం చేసిందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ విమర్శించారు. వైరాలోని శబరిగార్డెన్స్‌లో ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి తీన్మార్ మల్లన విజయాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అసమర్థతతో ఉప ఎన్నిక వచ్చిందన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ అయి కూడా గ్రాడ్యుయేట్లను, నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. రానున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టాభద్రులు ఇండియా కూటమి అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, అభ్యర్థి తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మార్కెఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, పమ్మి అశోక్, మిట్టపల్లి నాగి, దార్నా రాజశేఖర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ రైతులకు ప్రోత్సాహం



పామాయిల్ తోటను పరిశీలిస్తున్న భారతి

కారేపల్లి: కారేపల్లి మండలంలో సాగు చేస్తున్న పామాయిల్ తోటలను జిల్లా ఆయిల్ ఫెడ్ మేనేజర్ భారతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో రైతులు సుమారు వంద ఎకరాల్లో పామాయిల్ తోటలను సాగు చేస్తున్నారని, తక్కువ పెట్టుబడితో, అధిక లాభాలను పొందవచ్చన్నారు. పామాయిల్ తోటల సాగుకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని, సబ్సిడీపై మొక్కలను అందిస్తుందని, త్వరలో జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సయాయత్తం అవుతుందన్నారు. దీంతో రైతులకు రవాణా ఖర్చు సైతం తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు పామాయిల్ తోట సస్య రక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆళ్ల సత్యనారాయణ, పాలిక కోటేశ్వరరావు, యాకూబ్ పాషా, వడ్డే లక్ష్మణరావు, ఎంపీటీసీ పాండ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

- జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు



సమావేశంలో మాట్లాడుతున్న కమల్‌రాజ్

బోనకల్/చింతకాని: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బోనకల్ మండలంకేంద్రంలో, చింతకాని మండలంలోని లచ్చగూడెం గ్రామంలో పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతుడు ప్రశ్నించే గొంతు ఉన్న ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.బోనకల్ సమావేశంలో నాయకులు తిరుమలరావు, మల్లిఖార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, బందం శ్రీను, రవీందర్, చింతకానిలో ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త తిరుమలరావు, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతురావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకటరామయ్య, నాయకులు మంకెన రమేష్, పానుగోటి రత్నాకర్, కాలంగి చలమయ్య, పోల్నీడు కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ప్రచారం..

కల్లూరు: ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కల్లూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు పెడకంటి రామకృష్ణ, మేకల కృష్ణ, షేక్ కమ్లి, కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం, రాచమల్ల నాగేశ్వరరావు, టీవీ, సీహెచ్ కిరణ్‌కుమార్, సయ్యద్ రవూఫ్, ఆజ్మీరా జమలయ్య, కాశిమళ్ళ పావనం, మేకల అంజి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరురూరల్: రాకేష్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ మండలంలోని చంద్రుపట్ల, రఘునాథగూడెం, రఘునాథబంజరు తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, చంద్రుపట్ల మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, నాయకులు దొడ్డపనేని రవి, గోసు ప్రసాద్, వల్లభనేని మధుబాబు, జీనుగు సురేష్, సురేష్ పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాలపై నిర్లక్ష్యమేలా?

- పర్యవేక్షణ లేక దెబ్బతింటున్న వైనం
- వేసవిలో నీరులేక ఎండిపోతున్న మొక్కలు
- 50శాతం వనాల పరిస్థితి దయనీయం



తల్లాడ ప్రకృతి వనంలో అగ్ని ప్రమాదంలో చనిపోయిన మొక్కలు

తల్లాడ: పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత పల్లె ప్రకృతి వనాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దీంతో పల్లె ప్రకృతివనాల్లో మొక్కలు, వృక్షాలు వడబడి ఎండి పోతున్నాయి. ప్రారంభంలో అట్టహాసంగా చేసిన ఆ తర్వాత వాటి పట్ల నిర్లక్ష్యం చోటు చేసుకుంది. దీంతో ప్రకృతివనాలు వెలవెలబోతున్నాయి. సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత ఇక వాటిని పట్టించుకున్న నాథుడే లేడు. కార్యదర్శులు, సిబ్బంది పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో నాటిన మొక్కలు చనిపోతున్నాయి.

వేసవిలో నీటి ఎద్దడి..

పల్లె ప్రకృతి వనాలకు నీటి ఎద్దడి తీవ్రమైంది. ఈ ఏడాది విపరీతమైన ఎండలు ఉండటం, ఐదు నెలలుగా వర్షాలు కురవక పోవటంతో బోర్లు, బావుల్లో నీరు అడుగంటి పోయింది. బోర్లు, బావుల్లో కూడా నీరు లేక ఎండిపోయాయి. పంచాయతీ సిబ్బంది వాటిని వదిలేశారు. నీటి వసతి ఉన్న దగ్గర తప్పా మిగిలిన చోట్ల మొక్కలు ఎండి పోయాయి.

మొక్కలు నాటినాప్రయోజనం శూన్యం..

పల్లె ప్రకృతి వనాల్లో పలు రకాల పండ్లు, పూల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు నాటారు. నీటి ఎద్దడి ఏర్పడటం, పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి వల్ల వాటి పట్ల శ్రద్ధ తీసుకోక పోవటంతో వాటి రూపు రేఖలే మారి పోతున్నాయి.

తల్లాడ ప్రకృతి వనానికి అగ్ని ప్రమాదం..

తల్లాడ, గాంధీనగర్‌తండా, మంగాపురం గ్రామాలకు చెందిన ప్రకృతి వనాలు తల్లాడ ఎదుళ్ల చెరువు పక్కన పక్క పక్కనే ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేశారు. ఈ వనాలు మొదట నీరు అంది ఏపుగానే పెరిగినప్పటికీ ఈ వేసవిలో వాటికి నీటి ఎద్దడి తీవ్రమైంది. నీరు లేక కొన్ని మొక్కలు ఇప్పటికే చనిపోయాయి. తల్లాడ పల్లె ప్రకృతి వనానికి పక్షం రోజుల క్రితం అగ్ని ప్రమాదం సంభవించి కూడా కొన్ని మొక్కలు కాలిపోయాయి. తల్లాడ వనం నుంచి దాని పక్కనే ఉన్న మంగాపురం, గాంధీనగర్‌తండా పల్లెప్రకృతి వనాలకు కూడా నిప్పంటుకొని కొన్ని మొక్కలు చనిపోయాయి. రైతులు పొలాల్లో చెత్తకు నిప్పంటించడం వల్ల ఈ ప్రమాదం సంభవించిదని ఈఓ మహేష్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. దీంతో పాటు తల్లాడలో కోతుల బెడద కూడా బాగా ఉంది. కోతులు పడి కొమ్మలు విరగ్గొట్టడం, పూలు తెంపడం, చిన్న మొక్కలైతే వాటిని వేర్లుతో సహా పీకేయడం చేస్తున్నాయి. ఇక మండలంలోని 26 పంచాయతీల్లో 50 శాతం వనాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ప్రకృతి వనాల్లో మొక్కలు ఇప్పటికే 50 శాతం పాడై పోయాయి. మిగిలిని వాటినైనా దక్కించుకోవాలంటే అధికారులు దృష్టి పెట్టాలి. పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతీ రోజు మొక్కలకు నీరు పెడుతూ వాటిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



వల్లభి పల్లెప్రకృతి వనంలో ఎండిపోయిన చెట్లు

ముదిగొండ: మండలంలో పలు పల్లెప్రకృతి వనాలు పర్యవేక్షణ లేక అస్తవ్యస్తంగా మారాయి. రూ లక్షల నిధులు ఖర్చు చేసినా అధికారులు అలసత్వం, పర్యవేక్షణ లోపంతో సమస్యగా మారింది. మండలంలోని వల్లభి, అయ్యగారి పల్లి, పమ్మి, చిరుమర్రి, ముదిగొండ, మాధాపురంలలో ప్రకృతి వనాలు చిట్టడివిని తలపిస్తుంటే, మరికొన్ని చోట్ల అధికారుల పర్యవేక్షణ లేక గాలికి వదిలేశారు. మరికొన్ని పంచాయతీల్లో గేటుకు వేసిన తాళాలు తీసే పరిస్థితి లేకపోవడం గమనార్హం.

శ్రద్ధ తీసుకుంటాం

తల్లాడ పల్లె ప్రకృతి వనాలపై శ్రద్ధ తీసుకుంటాం. పంచాయతీ పరిదిలో రెండు ప్రకృతి వనాలు ఏర్పాటు చేశాము. గాంధీనగర్‌తండా, తల్లాడ పల్లె ప్రకృతి వనాలు పక్క పక్కనే ఏర్పాటు చేశాము. చెరువులో నీరు అడుగంటడం, విద్యుత్ బోరులో వచ్చే నీరు సరిపోక మొక్కలకు నీరు సరిపోవటం లేదు. చనిపోయిన మొక్కలను తీసేసి మళ్లీ మొక్కలను నాటి శ్రద్ధ తీసుకుంటాం.

– తల్లాడ, ఈఓ మహేష్

ప్రకృతివనాలతో ఉపయోగమే..



ఎంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల వల్ల ఉపయోగాలెన్నో ఉన్నాయి. వాటిపై శ్రద్ధ చూపాల్సిన అవసరం ఇప్పుడు పంచాయతీ అధికారులపై ఉంది. అధికారులు పట్టించుకోకపోవడం వల్ల మొక్కలు ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా పట్టించుకొని ప్రకృతి వనాలను రక్షించాలి.

– రెడ్డెం కృష్ణారెడ్డి, నారాయణపురం

ఊరికే అందం..



పల్లెప్రకృతి వనాలు ఊరికే అందంగా కన్పిస్తాయి. తల్లాడ పల్లె ప్రకృతి వనాలను టూరిజం స్థలంగా తీర్చిదిద్దాలనీ కలెక్టర్ చేసిన సూచనలకు భిన్నంగా ఇక్కడ జరుగుతుంది. దీంతో మొక్కలన్నీ ఎండి పోయి వనాలు వెల వెలబోతున్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలపై శ్రద్ధ తీసుకోవాలి.

– రెడ్డెం భూమిరెడ్డి, నారాయణపురం